క్లుప్తంగా

విచక్షణతో ఆత్మజ్ఞానం

నెల్లూరు(బృందావనం): విచక్షణతో ఆత్మ జ్ఞానం సిద్ధిస్తుందని, అలాంటివి పొందాలంటే సద్గురువును ఆశ్రయించాలనే విషయాన్ని శ్రీమచ్ఛంకర భగవత్పాద శంకర విరచిత వివేకా చూడామణి వివరిస్తుందని విశ్రాంత ఆంధ్రోపన్యాసకులు డాక్టర్ కప్పర గిరిజాలక్ష్మి పేర్కొన్నారు. పొగతోటలోని ఆదిశంకర ధ్యాన మందిరంలో వివేకా చూడామణిపై ఆదివారం ఆమె ప్రవచించారు. అనంతరం ఆమెను సత్కరించారు. ఆదిశంకర ధ్యాన మందిర మేనేజింగ్ ట్రస్టీ చక్రాల ఆనందకుమార్, మేనేజర్ చక్రాల వెంకటలక్ష్మీనరసింహం, జానకీదేవి, డాక్టర్ వీవీఆర్ మూర్తి, సూలూరు శివసుబ్రహ్మణ్యంశర్మ దంపతులు, అన్నవరం సత్యనారాయణ, తంగిరాల శ్రీకాంత్‌శర్మ, తూములూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం

నెల్లూరు(వేదాయపాళెం): ఇటీవల నిర్వహించిన మాదిగల రాజకీయ గర్జన సభ విజయవంతమైందని మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లాల శ్రీనివాసులు పేర్కొన్నారు. దర్గామిట్టలోని అంబేడ్కర్ భవన్‌లో మన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. సభను విజయవంతం చేసిన నేతలను సత్కరించారు. మన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళాధ్యక్షురాలు పల్లాల సునీత, రాష్ట్ర కార్యదర్శి సిద్ధవరపు పెంచలయ్య, జిల్లా యూత్ అధ్యక్షుడు కుమార్, ఉపాధ్యక్షుడు పైడిపాటి వెంకటేశ్వర్లు, జిల్లా గౌరవాధ్యక్షుడు ముట్లూరి సుబ్రహ్మణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి వంగపూడి రవి, శ్రీనివాసులు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు నివాళి

నెల్లూరు(వేదాయపాలెం): తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే నేటి మహిళలకు ఆదర్శమని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్య పేర్కొన్నారు. అయ్యప్పగుడి సమీపంలోని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. తొలుత పూలే దంపతుల విగ్రహాలకు నివాళులర్పించారు. బీసీ నేతలు వెంకటేశ్వరరావు, మల్లికార్జున, దయాకర్, శ్రీనివాసులు, జయరామరాజు, విజయకుమార్, సునీల్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అవార్డుల ప్రదానం

నెల్లూరు(బృందావనం): ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో ప్రతిభావంతులైన 15 మంది మహిళలకు సృజన మహిళా శక్తి అవార్డులను నగరంలోని పురమందిరంలో సృజన సాహిత్య, సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో అందజేశారు. శిరీషా చౌదరి, ధనలక్ష్మి, శాంతలక్ష్మి, విజయలక్ష్మి, గిరిజ, కల్యాణి, జ్యోత్స్న, రమణశ్రీ, రేఖారాణి, పద్మ, విజయలక్ష్మి, శారద తదితరులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. శివకుమార్‌రెడ్డి, ప్రసన్నలక్ష్మి, ప్రదీప్, సుజాతరెడ్డి, అరుణ, కేశవ నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు (టౌన్): పొదలకూరు రోడ్డులోని జెడ్పీ హైస్కూల్లో మహిళా దినోత్సవాన్ని జెడ్పీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను సత్కరించారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి ఖాజామస్తాన్, కోశాధికారి చెంచయ్య, బలరామయ్యనాయుడు, జయప్రకాష్, రసూల్, మేరీ బ్లెస్సింగ్టన్, భారతి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నెల్లూరు(బారకాసు): విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఇల్లు దగ్ధమై నిరాశ్రయులైన కుటుంబానికి సాయాన్ని పవర్‌యూత్ స్వచ్ఛంద సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం అందజేశారు. పొర్లుకట్టకు చెందిన రమేష్ తన భార్య, ముగ్గురు పిల్లలతో కలసి కొద్ది రోజుల క్రితం ఊరెళ్లిన సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైంది. దీంతో వారికి దుస్తులు, నిత్యావసర సరుకులు తదితరాలను అందజేశారు. సంస్థ వ్యవస్థాపకుడు కోగిలి రమేష్‌రాజు, అధ్యక్షుడు మునివెంకటసూర్య, సభ్యులు కొండారెడ్డి, అభిషేక్, బాలాజీ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అభినందన సభ రేపు



నెల్లూరు(వేదాయపాళెం): బిహార్ మాజీ సీఎం, భారతరత్న కర్పూరీ ఠాకూర్ అభినందన సభను పురమందిరంలో మంగళవారం నిర్వహించనున్నామని జననాయక్ కర్పూరీ ఠాకూర్ ఫౌండేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామచంద్రమూర్తి, కందుకూరు శ్రీకుమార్ పేర్కొన్నారు. కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను ముత్తుకూరు రోడ్డులోని ఓ హోటల్ సమావేశ మందిరంలో ఆదివారం ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడారు. కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్నను కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంపై ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి తరలిరావాలని కోరారు. బీసీ నేతలు నారాయణరావు, ఖాజా, చౌకచర్ల గిరి, కాకాణి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు మేమంతా సిద్ధం

బాపట్ల జిల్లా మేదరమెట్లలో ఆదివారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన సిద్ధం నాలుగో సభకు కోవూరు, సర్వేపల్లి నియోజకవర్గాల నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. ఎన్నికలకు మేమంతా సిద్ధమంటూ ఉరకలేసే ఉత్సాహంతో ప్రత్యేక వాహనాల్లో బయలుదేరాగా ప్రజాప్రతినిధులు జెండా ఊపి ప్రారంభించారు.

- రెండు నియోజకవర్గాల నుంచి భారీగా తరలిన కార్యకర్తలు



పొదలకూరు: పార్టీ జెండా ఊపి బస్సులను ప్రారంభిస్తున్న నేతలు



ముత్తుకూరు : బ్రహ్మదేవిలో వైఎస్సార్‌సీపీ శ్రేణుల ఉత్సాహం



ముత్తుకూరు : పంటపాళెం వద్ద బస్సులు



మనుబోలు: కట్టువపల్లి నుంచి వెళ్తున్న కార్యకర్తలు

పొదలకూరు: సిద్ధం సభకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలం నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. పొదలకూరు పట్టణంలో మాజీ ఎంపీపీ, బీసీ నాయకుడు కోనం చినబ్రహ్మయ్య పార్టీ జెండాను ఊపి బస్సులను ప్రారంభించారు. దారి పొడవునా సిద్ధం సభ వాహనాలే కనిపించాయి.

➡ ముత్తుకూరు: మేదరమెట్ల సిద్ధం సభకు మండలం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. 50 బస్సులు, 25 కార్లు, వ్యాన్లలో బయలుదేరి వెళ్లారు. ఉదయం నుంచే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి అనుకూలంగా నినాదాలు చేసుకుంటూ ర్యాలీగా వాహనాల వద్దకు చేరారు. కిక్కిరిసిన అభిమానంతో వాహనాలు మేదరమెట్ల వైపు వెళ్లాయి.

➡ మనుబోలు: సిద్ధం సభకు మండలంలోని అన్ని పంచాయతీల నుంచి భారీగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలివెళ్లాయి. మనుబోలు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బస్సులు, టెంపోలు, కార్లలో బయలుదేరారు.

➡ వెంకటాచలం: సిద్ధం సభకు మండలంలో అన్ని గ్రామాల నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివెళ్లారు. బస్సులు, కార్లలో ఉత్సాహంగా బయలుదేరారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య మాట్లాడుతూ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పిలుపుతో వేలాది మంది సభకు కదిలారని చెప్పారు. ఇది జగనన్నకు ఉన్న ప్రజాదరణకు నిదర్శనమన్నారు.

➡ తోటపల్లిగూడూరు : సిద్ధం సభకు మండలం నుంచి భారీ ఎత్తున వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఊహించిన దానికంటే పార్టీ నేతలతో పాటు ప్రజలు కూడా స్వచ్ఛందంగా తరలివెళ్లారు.

➡ కోవూరు : సిద్ధం సభకు కోవూరు మండలం నుంచి 43 బస్సుల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బయలుదేరారు. వీటిని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యుడు నిరంజన్‌బాబురెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మండల ఏఏబీ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, నేతలు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, సాయియశ్వంత్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, సుధీర్, రమేష్, ప్రసాద్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

➡ ఇందుకూరుపేట : మండలంలోని అన్ని గ్రామాల నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున సిద్ధం సభకు తరలివెళ్లారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జై కొడుతూ వెళ్లారు. దీంతో గ్రామాల్లో కోలాహలం నెలకొంది.

➡ కొడవలూరు : మండలం నుంచి భారీ ఎత్తున వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు 'సిద్ధం' సభకు తరలివెళ్లారు. సుమారు 30 ప్రత్యేక బస్సుల్లో ఉదయం 9 గంటలకే అన్నిగ్రామాల నుంచి రాచర్లపాడు గమేసా ఫ్యాక్టరీ వద్దకు చేరుకున్నారు. ఇక్కడ డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు జెండా ఊపి ప్రారంభించగా బస్సులు బయలుదేరి వెళ్లాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధం సభకు స్వచ్ఛందంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, నాయకులు చక్కా మనోహర్‌బాబు, వేముల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



మనుబోలు : జట్లకొండూరు నుంచి..



తోటపల్లిగూడూరు నుంచి..



కోవూరు నుంచి వెళ్తున్న పార్టీ నేతలు



ఇందుకూరుపేట : కొరుటూరు నుంచి వెళ్తున్న నాయకులు



కొడవలూరు : గమేసా ఫ్యాక్టరీ వద్ద బస్సులలో వెళ్తున్న నేతలు

శరవేగంగా పైపులైన్ పనులు



పైపులైన్ వేస్తున్న వర్కర్లు



మెయిన్ రోడ్డు పక్కన తవ్వకం

- పొదలకూరు పట్టణానికి కండలేరు జలాలు
- మరో నెలరోజుల్లో మంచినీటి సరఫరా

పొదలకూరు: పట్టణంలో శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక పైపులైన్ నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చొరవ తీసుకోవడంతో ఇది సాధ్యమైంది. రూ.3.93 కోట్ల అంచనాలతో కాంట్రాక్టర్లు పనులను ప్రారంభించారు. వీలైనంత త్వరగా పూర్తి చేసి తాగునీటిని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పొదలకూరు - రాపూరు మార్గంలో కండలేరు నుంచి డేగపూడి వరకు పైపులైన్ నిర్మాణం పూర్తి చేశారు. మరో ఆరు కిలోమీటర్ల దూరం చేపట్టాల్సి ఉందని ఏఈ కె.కసనానాయక్ వెల్లడించారు. అనుమతి పొందిన 8 ఇంచ్‌ల వెడల్పు కలిగిన పైపులను దిగుమతి చేసుకుని నిర్మాణం చేస్తున్నారు.

ట్యాంకు నిర్మాణం

పట్టణంలోని వినాయకమాన్యంలో ట్యాంకును నిర్మించి సుమారు 50 శాతం పట్టణ ప్రజల తాగునీటి అవసరాల కోసం ప్రత్యేక పైపులైను ద్వారా కండలేరు జలాలను తరలించి సరఫరా చేసేందుకు అంచనాలు వేశారు. మిగిలిన 50 శాతం అవసరాలకు పట్టణంలో ఉన్న ట్యాంకుల నుంచి పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కండలేరు నుంచి పైపులైను నిర్మాణ పనులు పూర్తి చేసి పట్టణ ప్రజలకు వీలైనంత త్వరగా ప్రతినిత్యం తాగునీటిని అందించడమే ప్రధాన లక్ష్యంగా పనులు చేపడుతున్నారు.

హరహర.. శంభో శంకర



గండవరం వీధుల్లో ఊరేగుతున్న ఉదయకళేశ్వరుని రథం



కమనీయంగా సాగుతున్న స్వామి అమ్మవార్ల తెప్పోత్సవం

- అంగరంగ వైభవంగా ఉదయకళేశ్వరుని రథోత్సవం

కొడవలూరు : గండవరంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గంగా పార్వతి సమేత ఉదయకళేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి అమ్మవార్ల రథోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. తొలుత ఉదయం 10.30 గంటలకు అందంగా అలంకరించిన రథంపై స్వామి అమ్మవార్లను కొలువుదీర్చారు. ఉదయకళేశ్వరుని రథాన్ని స్వయంగా లాగితే సకల సౌభాగ్యాలు, పుణ్యం సిద్ధిస్తుందన్న విశ్వాసంతో అప్పటికే అక్కడికి పెద్ద ఎత్తున చేరుకున్న భక్తులు స్వామి అమ్మవార్ల రథం లాగేందుకు పోటీ పడ్డారు. గ్రామ వీధుల్లో హర హర.. శంభో శంకర అంటూ భక్తులు రథాన్ని లాగుతుంటే అడుగడుగునా భక్తులు రంగవల్లులతో స్వాగతం పలికి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో గ్రామంలోని వీధులు భక్తజనంతో కిక్కిరిసిపోయాయి. అనంతరం స్వామి అమ్మవార్లకు చందన అలంకారం, పూలంగి సేవలు అత్యంత వేడుకగా నిర్వహించారు.

నేత్రపర్వంగా తెప్పోత్సవం

ఆలయ ప్రాంగణంలోని కోనేరులో రాత్రి స్వామి, అమ్మవార్ల తెప్పోత్సవం నేత్రపర్వంగా సాగింది. తొలుత అందంగా అలంకరించిన తెప్పపై స్వామి అమ్మవార్లు కొలువుదీరారు. అనంతరం కోనేరులో నీటిపై తేలియాడుతూ తిరుగుతున్న తెప్పను వీక్షించేందుకు భక్తజనం పోటీ పడ్డారు. దీంతో ఆలయ ప్రాంగణమంతా భక్తజనంతో కిటకిటలాడిపోయింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సీఐ ఎంవీ సుబ్బారావు, ఎస్సై కె.వీరప్రతాప్ తన సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బండి శాంతయ్య, సీనియర్ నాయకుడు ఎ.మోహనకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు పెనాక శ్రీనివాసులురెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు రామిరెడ్డి రాజేష్‌రెడ్డి, వాసిపల్లి వినయ్‌కుమార్‌రెడ్డి, పేట మధు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పోలీస్‌స్టేషన్‌కు 'పది' పరీక్ష పత్రాలు



ప్రశ్నపత్రాలను భద్రం చేస్తున్న అధికారులు

కోవూరు : ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు సంబంధించి ప్రశ్నపత్రాలు కట్టుదిట్టమైన భద్రత నడుమ కోవూరు పోలీస్‌స్టేషన్‌కు ఆదివారం చేరాయి. వీటిని పరీక్షల అధికారులు కస్టోడియన్ పర్యవేక్షణలో ట్రంకు బాక్సుల్లో భద్రపరిచి సీల్ వేశారు.

ఉచిత వైద్య శిబిరం రేపు

నెల్లూరు(బృందావనం): నీలగిరి సంఘంలోని హెబ్రోన్ బిలీవర్స్ చర్చి వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించనున్నామని నెల్లూరు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ప్రధాన కార్యదర్శి రెవరెండ్ డేవిడ్ దయాసాగర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పాస్టర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అబాకస్ జిల్లా స్థాయి పోటీలు

నెల్లూరు (టౌన్): బుజబుజనెల్లూరులోని శ్రీనివాస స్కూల్లో అబాకస్, మ్యాథ్స్ జిల్లా స్థాయి పోటీలను ఆదిత్య ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. విజేతలకు బహుమతులు, పాల్గొన్న వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'స్పందన'ను సద్వినియోగం చేసుకోండి

నెల్లూరు(బారకాసు): ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ వికాస్ మర్మత్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. కార్యాలయంలోని అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో ఉదయం 10.30 నుంచి నిర్వహించనున్న కార్యక్రమంలో అర్జీలను అందజేయాలన్నారు.

కనులపండువగా శివపార్వతుల కల్యాణం



నెల్లూరు(వీఆర్సీసెంటర్): వెంకటేశ్వరపురంలో కొలువైన రామలింగేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణాన్ని కనులపండువగా ఆదివారం నిర్వహించారు. కల్యాణ మహోత్సవాన్ని వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు.

కమనీయం.. శివపార్వతుల కల్యాణం



ప్రత్యేకాలంకరణలో స్వామి, అమ్మవార్లు

పొదలకూరు : మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా స్థానిక కామాక్షితాయి సమేత రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో స్వామి, అమ్మవార్ల కల్యాణం ఆదివారం కమనీయంగా సాగింది. ఆర్యవైశ్య సంఘం వారు ఉభయకర్తగా వ్యవహరించారు. వందలాది మంది భక్తులు కల్యాణాన్ని వీక్షించారు. వెంకటచలపతి - సునీతాలక్ష్మి అన్నప్రసాదాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐదు దశాబ్దాలుగా స్వామి, అమ్మవార్ల కల్యాణాన్ని నిర్వహిస్తున్న ప్రధానార్చకుడు ప్రసాద్‌స్వామి దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఈఓ పెంచల వరప్రసాద్, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరునికి గజ వాహనసేవ



గజ వాహనంపై ఊరేగుతున్న స్వామి అమ్మవారు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా రామలిగేశ్వరునికి గజ వాహనసేవ నిర్వహించారు. ఉభయకర్తలుగా ఆర్యవైశ్యులు వ్యవహరించారు. అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. బాణసంచా, మేళతాళాలతో ఊరేగింపు కొనసాగింది.

ఓటు ప్రాముఖ్యతపై అవగాహన సదస్సులు

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు



కోవూరు : ప్రజాస్వామ్య దేశంలో ఓటు నమోదు నిరంతర ప్రక్రియ అని, ఇప్పటికే యువతలో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేలా సదస్సులు నిర్వహించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.శ్రీనివాసులు అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో ఆయన ఆదివారం మాట్లాడారు. ఇతర ప్రాంతంలో ఉన్న ఓటును ప్రస్తుత ప్రాంతానికి బదిలీ చేసేందుకు ఫారం -8ను ఉపయోగించుకోవాలన్నారు. దీనికోసం కొందరు ఫారం-6ను ఉపయోగిస్తున్నారని, దీనివల్ల అనేక ఇబ్బందులు వస్తాయన్నారు.

నియోజకవర్గంలో..

కోవూరు నియోజకవర్గానికి సంబంధించి కొత్త ఓటర్ల నమోదు కోసం ఇప్పటి వరకు 4,850 దరఖాస్తులు రాగా అందులో 3,001 దరఖాస్తులను అంగీకరించినట్లు తెలియజేశారు. ప్రస్తుతం 930 పెండింగ్‌లో ఉండగా, 919 దరఖాస్తులను తిరస్కరించినట్లు తెలిపారు. అదేవిధంగా ఫారం-7 కోసం 1,056 దరఖాస్తులు రాగా 622 అంగీకరించి 63 తిరస్కరించగా.. 371 పరిశీలనలో ఉన్నాయన్నారు. అదేవిధంగా ఫారం-8కు 550 దరఖాస్తులు రాగా అందులో 393 అంగీకరించామని, 52 దరఖాస్తులను తిరస్కరించగా.. 105 పెండింగ్‌లో ఉన్నాయన్నారు.

పెన్‌కాక్ సిలాట్‌పై శిక్షణ



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): పెన్‌కాక్ సిలాట్‌పై కోచ్‌లకు శిక్షణ కార్యక్రమాన్ని సరస్వతీనగర్‌లోని డాక్టర్ కిషోర్స్ రత్నం స్కూల్లో ఆదివారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ పెన్‌కాక్ సిలాట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారుడు మనోజ్‌సాయి నేతృత్వంలో నిర్వహించిన శిక్షణకు 50 మంది కోచ్‌లు హాజరయ్యారు. పెన్‌కాక్ సిలాట్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ భరద్వాజ్, అసోసియేషన్ సభ్యులు ప్రసాద్, చాముండేశ్వరి, సునీల్, రాష్ట్ర టెక్నికల్ కమిటీ సభ్యులు తాసిన్, జానీబాషా, లక్ష్మణ్‌నాయుడు, వెంకట్రావు, వాసుదేవ, నూర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.